


# మారాజు

బీనాదేవి

వెన్నెల్లల్లా వుండే రాజమ్మ వెన్నెల్లాగే వుంటుంది. చల్లగా మెరిసే రాజమ్మ వొళ్ళు—తెల్లని వెన్నెల కాలువలోపడి జారిపోయినట్టున్నా—ఆ వొంట్లో మెరుపుంది. మెరుపుతో అందం వుంది అందుకే రాజమ్మ పెనిమిటికి రాజమ్మంటే మక్కువుంది.

ఓరోజు పైనున్న తెల్లని వెన్నెల్ని చూస్తూ, పక్కనున్న వెన్నెల్ని దగ్గరికిలాక్కున్న పెనిమిటిన్ని వారించి "మావాఁ!! నీకో మంచో ర్తచెప్పనా!" అంది రాజమ్మ.

"ఏంటే అది?" ఆత్రంగా అడిగేడు పెనిమిటి. "ఏమంటే ... ఏమంటే ... నే చెప్పను ఫో!" రాజమ్మ సిగ్గుపడితే, నల్లని ముఖంలో కాస్తంత సిగ్గుమెరసి, తేనెగోళీ జారిన గులాబీరేకులా వుంది.

•

అప్పుడామె పెనిమిటి "అదేమో చెప్పమని" బలవంతం చెయ్యలేదు. ఐదునిమిషాలాలోచించేక, నల్లవెన్నెల బుగ్గమీద ఓ చల్లని చిటికేశాడు.

ఆ వేళకి వినాయకచవితి సరిగ్గా ఆర్నెల్ల మీద మరో రెండ్రోజులుంది.

* * *

"మావాఁ! యీ వినాయక చవితి నాడు పుడతాడు. యీడు గొప్పోడౌతాడు మావాఁ!! ఏసగ నాగే రాజా బిక్కీసిది" అంది రాజమ్మ వినాయకచవితి నాడు.

పెనిమిటి తెల్లగా నవ్వి నల్లటి పిల్లవెన్నెల బుగ్గ మీద చల్లని ముద్దెట్టుకున్నాడు. "చంద్రాతే నాకు నువ్వన్నా, చెంద్రుడన్నా మాపెద్ద యిష్టం. అంచేతాడికి చెంద్రన్నని పేరెట్టుకుందాం" అన్నాడు మురిపెంగా.

చంద్రన్న వినాయకచవితి వెళ్ళిన కొన్నాళ్ళకి పాకరకం నేర్చుకున్నాడు. నేర్చుకుంటూ నప్పుడోకసారి నేల్ని కవిసించిన రెండచేతుల్ని నోట్లో పెట్టుకుంటే, అది చూచి నాదేశ్చానవ్వాడు "యీడు మా అయ్యలాగే మా పెద్ద పదుడు మావాఁ" అంది రాజమ్మ వాడ్ని నమురాయిస్తూ. "ఔనే. మా గొప్పోడు పదుడు" అన్నస్నేడు

పెడివిటి, నవ్వి "ఆదారి మేష్టారు చేతిరి మేక్రం ఏయిద్దామే" అన్నారు.

చంద్రన్న పుట్టిన కొన్నాళ్ళకి ఆదారి మేష్టారు వాడి జాతకచక్రం రాసేరు. రాసి. అందమైన అమ్మాయి జ్వరాన్ని డాక్టరతి జాగ్రత్తగా పరీక్షించినట్టు- చక్రాన్ని చాలాసేపు చాలా ఆసక్తిగా పరీక్షించి, "మాంచి చురుకైన వాడు, సహదేవుళ్ళాంటివాడు, రాజయోగం వుంది, ఏనుగెక్కుతాడే నీ కొడుకు" అన్నా రాయన నవ్వుతూ. ఆ మాటలు తల్చుకొని రాజమ్మ ఎప్పుడూ మురిసిపోతూ వుంటుంది.

కంద చేమని మొదట పసవదార్థంగా స్వీకరించిన చంద్రన్న నల్లగా, దుబ్బుగా, ఏపుగా చిక్కని చిన్న నల్ల వెన్నెల్లా పెరగటం ప్రారంభించాడు. వాడికి వళ్ళొచ్చేక పాలివ్వడానికేద్చేది వాళ్ళమ్మ. నడకొచ్చేక వాడికి తగిల్నన్ని దెబ్బలేవిళ్ళడికీ తగిలుండవు. రాజమ్మకెప్పుడూ ఆశ్చర్యం కలిగించే విషయమేమిటంటే, వాడు చేసిన పనల్లవల్ల వాడికెద్రైనా దెబ్బ తగుల్తే ఏడ్పించకుండా దెబ్బ దాచుకోవడం, ఏడవకపోవడం.

చంద్రన్న, నడకొచ్చినప్పట్నుండీ వాళ్ళమ్మ గేదెకి పాలుతీస్తున్నప్పుడు, ఆమెవద్ద పాలకయే వాడు గ్లాసు పట్టుకొని. ముందుగా చెంబులోకి పాలు తీస్తే ఏడ్చేవాడు. వాడి గ్లాసులోకి ముందు తియ్యలేదని. ఏ కోరికా అణచుకోలేని తనకొడుకు చురుకని, తెలివైనవాడనీ, మురిసి ముద్దుపెట్టుకుంటుండేది రాజమ్మ. కాని ఆమె భర్త మాత్రం "యీడు ఇతికి బాగుండదే! యింత సురుకుండగూడదు" అన్నప్పుడు మాత్రం బాధపడి "ఏటి మావా! సురుగ్గున్న వాళ్ళంతా సస్తారా?" అని తిరిగి ప్రశ్నించేది.

శీతాకాలంలో సాయంత్రం కళ్ళంవద్ద చలి మంట వేసుకుని రాజమ్మా, ఆమె భర్తా, చంద్రన్న, కావలా కుక్క కూర్చున్నపుడు, చంద్రన్న తన తల్లి వళ్ళోనుండి గెంతి కుక్క వీపుమీదికి ఎక్కడానికి చేసే ప్రయత్నాలు, రాజమ్మ తన హృదయంలో అందంగా, ఆనురాగంతో దాచుకున్న విషయాలు. సాయంత్రం వేళ పొలంనుండి వస్తున్నప్పుడు తన నాతిగో పుటనుండే ఎవర్నీ ఎత్తుకోనియ్యలేదు. దాని పడవలేదు. వాడు కోరుకున్న వాహనం వాళ్ళ గేదె. ముందు వెళ్తున్న గేదె మీద కూర్చుని, వెనక వస్తున్న తనవేపు ఆనందం వెలుగుతున్న కళ్ళతో చూసి, తన చిన్నచేతుల్తో ఉత్సాహంగా వాడు చప్పట్లు కొడుతూవుంటే రాజమ్మకు ఆనందంతో దిగులనిపించేది. "ఏటి మావా! యీ ఒక పశులవిచ్చి!" అనేది తనకే అర్థంకాక. "పెద్దయినాక ఏనుగెక్కుతాడో ఏటో!" అనేది భర్త మాటాడక పోవడం చూసి.

"ఎందుకెక్కడూ! నీ కొడుకేగా!" అని భర్త అంటే సిగ్గుతో వయారంగా నుంగిపోయేది రాజమ్మ. ఆ సిగ్గు తెరవెనక లీలగా ఓ తెల్ల ఏనుగు, దాని మీద మైసూరు మహారాజులా స్వారీ చేస్తున్న చంద్రన్న కన్పించేవారామెకు.

పక్కపూళ్ళో రాజమ్మ తమ్ముడికి కూతురు పుట్టింది. చంద్రన్న నాలుగోఏట "నీకు పెళ్ళాం పుట్టిందిరోయ్ చెంద్రన్నా" అంటూ పొంగిపోయింది రాజమ్మ. తెమ్మల్లుపోయేక "నీ పెళ్ళాన్ని సూద్దుగాని రారా" అని తీసికెళ్ళింది చంద్రన్నని.

రాజమ్మ తమ్ముడు ఆప్యాయంగా "రారా అల్లుడూ" అంటూ ఇన్నాళ్ళగ్గానే చంద్రన్నని ఎత్తుకున్నాడు. "ఏది మావా! పెళ్ళాం?" అని అడిగేసేడు చంద్రన్న. వాడి మావ మెడని తన రెండు చేతుల్తో చుట్టేసి.

"ఓరి పెళ్ళావేయ్!" అనడిగేసుకూ అర్థంకాక.

---

డాక్టరుగార్ని ఏందుకు అహ్వానిచేరు. ఆహ్వానం పెదర చిప్పి ఏదో జవాబు రాసి పంపేరు, డాక్టరుగారు. అదేమిటో ఎవరికీ అర్థంగాలేదు. ఒస్తారో తెలీదు, రారో తెలీదు. "జవాబు రాయకపోయినా బాగుణ్ణు" అనిపించింది.

"మందుల షాపులవాళ్ళకి తెలుస్తుందండీ. డాక్టర్ల రైటింగూ" అన్నాడెవరోను.

వరేకదా అని పట్టుకెళ్ళేరు, చీటీ. మందుల షాపాయన చూసేడు. లోపలికెళ్ళి ఓ సీసా తెచ్చి "మూడు రూపాయలు ఎనభైపైసలివ్వండి" అన్నాడు.

"అది పెళ్ళాం అన్నా" అని రాజమ్మ అర్థం చెప్తే ఆమె తమ్ముడు "ఐరి పీ!" అంటూ చంద్రన్నని గాల్లో పైకెగరేసి పట్టుకున్నాడు. చంద్రన్న ఏదనుకుంటాడేమోనని చూస్తున్నాడు వాడి మావఁ. కాని చంద్రన్న "మరోసారి మరోసారి" అంటూ మారాం చేస్తే "యీడేదో గొప్ప దొరలాగే రాజమ్మా!" అన్నాడు మావఁ నవ్వుతూ.

"పెద్దయినాక ఏనుగెక్కి పట్నం కట్టుకుంటానంటన్నా నీ అల్లుడు" అంది సగర్వంగా రాజమ్మ.

యిల్లు చేరేక చంద్రన్నకి వాడి పెళ్ళాన్ని చూపించి, ఎత్తుకోమని వాడేమంటాడోనని ఆత్రంగా చూస్తున్నారు అన్నా చెల్లెలూ. కాని చంద్రన్నమాత్రం ఎత్తుకోలేదు. "ఏరా! ఎట్టాగుందిరా నీ పెళ్ళాం!" అంది రాజమ్మ మెరిసే కళ్ళతో.

"ఛా! యింత చిన్నదా?" అని నిరుత్సాహంగా అన్న చంద్రన్న మాటలకి అంతా గొల్లుమని నవ్వేరు. "ఓరినీ! నీకు పెద్ద పెళ్ళాం కావాల్నేటా ఎదవా!" అంటూ చంద్రన్నని వాడి మావఁ ఎత్తుకొని గాల్లో కెగరేసి పట్టుకున్నాడు. "మరోసారి" అని చంద్రన్న చేత మూడుసార్లు అడిగించుకొని మరీ ఎగరేశాడు మరోసారి రాజమ్మ తన సంతోషం భరించలేకపోయింది. "అన్నా!



యిప్పుడే చెపుతున్నా. నీ కూతుర్ని యీడికే యీదాని కిచ్చేను" అంది ప్రతి అక్షరం వత్తి పలుకుతూ.

"అట్టాగేనే పిల్లగావాలంటే యిప్పుడే తీసకపోయే" అన్నాడు చంద్రన్నక్కాబోయే మావఁ.

రాజమ్మకి కాలికలు ఆడుతూ తెలియకపోయినా "యినాయత నవితినాదుబ్బేదు" అంటుంది రాజమ్మ చంద్రమ్మ వయసు గురించి. ఐదేళ్ళు వెళ్ళిన దగ్గర్నుండి గేదెని కడిగే బాధ్యత తనమీ దేసుకున్నాడు చంద్రన్న. వాళ్ళమ్మ వద్దన్నా వినకుండా వాడి వెనకాల వాళ్ళమ్మగానీ వాళ్ళ నాన్నగానీ వస్తే ఏడ్చే వాడు రావద్దని. ఆనాడు మామూలు ప్రకారం గేదెని కడగడానికి తీసుకెళ్ళాడు. వాడు గేదెని తీసుకెళ్తున్నప్పుడు కంగారుపడలేదు రాజమ్మ. కాని వాడు కాలువనుండి తిరిగివస్తున్నప్పుడు మాత్రం ఏడుస్తూ వాడి కెదురు పరుగెత్తింది. చచ్చిన పాముతో గేదెని తోలుతున్న వాడి చేతిలోని పాముని విసిరేసి, వాడిని గట్టిగా గుండెలకు హత్తుకుంది. కొంత తేరుకున్నాక "ఇదేం పనిరా" అనిమాత్రం అనగల్గింది. భయంతోనూ, ఆందోళనతోను ఆమెగొంతు పూడుకుపోయింది. వాడికేం అర్థం కాలేదు ఏ పని గురించి అడుగుతోంది. ఎందుకేడుస్తోందో అసలర్థం కాలేదు. అంచేత ఏం మాట్లాడలేదు వాడు.

"ఏందిరా చెంద్రిగా! పాముని పట్టుకున్నావ్! కుడితే సావ్వంత్రా!" అంది వాడికర్థం అయ్యేటట్టు.

"సచ్చిందే గండే" అని సముదాయించేడు వాడు వాళ్ళమ్మని.

రాజమ్మ కారాత్రి నిద్రపట్టలేదు. కొడుకు చురుకుని సంతోషించే ఆమెకు, ఆ చురుకు తనమే శాపంలా అన్పించింది. అర్థరాత్రయినా నిద్ర పట్టలేదు. సరికదా గుండెల్లో దిగులెక్కువైంది. చెప్పలేని భయం ఆమెని తొలగదీసుకుంది. చంద్రన్న గురించి ఏదో చెప్పలేని ఆరాటం. వాడు బతికి బాగుండాలని వెయ్యి దేవుళ్ళకి మొక్కుకుంది.

వాడి ప్రాణానికి అప్పుడే ఏదో ముప్పు కలిగినట్లుగా వాడి పక్కలో పడుకున్నది, వాణ్ని

దగ్గరగా తీసుకుంది. కాని వీడో అర్థంకాని విచారంతో కళ్ళల్లో నీళ్ళు తిరిగేయామెకి.

ఈ లోగా లేచిన ఆమె భర్త "యింకా నిద్దర్పోలేదే నువ్వు!" అంటూ సహం నిద్రలోనే పలకరించేడు.

"నిద్దర రానేదు మావా!" అంది రాజమ్మ కన్నీళ్ళొత్తుకుంటూ.

"యిప్పుడేంవచ్చిందే నీ బాధ!" అనడిగేడు మావ.

"ఇందాక పొద్దుని తల్చుకుంటే బయమేస్తోంది మావా!" అంది గొంతుకలో ఆతృత కనపడకుండా.

"ఇప్పుడేం గానేదుగదే తొంగో" అంటూ రెండో వేపు తిరిగేడా మావ.

"అదిగాదు మావా! యీ దెప్పుడూ యింతే బయమేనేదనలు. మొన్నోపాలి తేలొస్తే యిట్టాగే సెప్పుతో పంపినాడు" అని ఆమె యింకా తన బాధ వెళ్ళబోసుకోబోతే, ఆమె మావ అడ్డొచ్చి "అదు వ పక్షంలో అంతా మీ అయ్యాపోలికేనే. పర్వానేదు. తొంగో" అంటూ తాను తొంగున్నాడు.

భయం తెలియని కొడుకుని, తన బాధ అర్థం చేసుకోలేని భర్తని పొందిన రాజమ్మ వాళ్ళిద్దర్నీ తన జీవితంలో తొలిసారి తిట్టుకుంది మనసులో.

తెల్లార్లూ నిద్రలేని రాజమ్మ, తెల్లారకుండా పనల్నీ పూర్తి చేసుకుని చంద్రన్నని నిద్ర లేపుతుంటే ఆమె భర్త ఆశ్చర్యపోయేడు. నాటి వరకు తాను చంద్రన్నని నిద్రలేపుతే ఒప్పుకోనేదికాదు రాజమ్మ. "పడుకోని మావా! లేపేస్తే ఒక్కపోతాడు" అంటూ. యీ వేళ తెల్లారకుండా రాజమ్మ వాడిని లేపేస్తుంటే "ఎందుకే యిప్పుడాడ్ని లెగ్గొడతావు?" అని అడగకుండా వుండలేక పోయేడామె భర్త.

"నీకు తెల్దు మావా!, యీడ్ని బళ్ళోనెయ్యే గాని నా బెంగలేదు" అని చంద్రన్నని లేవగొట్టి, బట్టలు తొడిగి, తాను పొలబెంబు వట్టుకుని తయారైంది రాజమ్మ. "పొకిలు గోరింటో పొలిచ్చేవి, యీడ్ని బళ్ళో పొడేసి వొచ్చేస్తా మావా! నీ వీడనేవుండు" అని భర్తతో అని, "అయ్యకి దణ్ణవెట్టరా ఎదవా" అని చంద్రన్న చేత వాడి తండ్రికి నమస్కారం పెట్టించి, తీసికెళ్ళిపోయింది. తన తండ్రి పోలికని, తండ్రిపేరని చంద్రన్నని ఎప్పుడూ తిట్టని రాజమ్మ యీనాడు "ఎదవా" అని తిడితే, చంద్రన్న భయపడ్డాడు. వాడి తండ్రి ఆశ్చర్యపోయేడు.

చంద్రన్న చదువు సరిగ్గా పదిరోజులు సాగింది. రెండోనాడు చంద్రన్నని బడిలో దిగబెట్టానికొచ్చిన రాజమ్మతో అచారిమేష్టారు "నీ కొడుకు చురుకే" అన్నారు. మూడోనాడు "మా చెడ్డ చురుకు" అన్నారు. నాలుగోనాడు "మొండి చురుకు" అన్నారు. తర్వాత కొన్నాళ్ళు



"మాంచి మరుకు" దగ్గర ఆగింది అచారి మేష్టారి అంచనా.

బళ్ళోవేసిన ఎనిమిదవ రోజున తన బలపం తోవలో పారేసుకున్నాడు చంద్రదన్న. దానివల్ల వాడేం ఇబ్బందిపడలేదు. వాడిపక్కనకూర్చున్న కరణం కొడుకుదగ్గర రెండుబలాపా లుండబట్టి. ఇబ్బందివచ్చినదల్లా కరణం కొడుకే వాడిదగ్గర చంద్రదన్న బలవంతంగా బలపంలాక్కున్నప్పుడు.

అచారి మేష్టారు రాగానే, కరణం కొడుకు పిర్యాదు చేసేడు చంద్రదన్న మీద. "వాడి బలపం తీసుకున్నావా?" అని సాధ్యమైనంత భయంకరంగా మొహం పెట్టి అడిగేరు అచారి మేష్టారు చంద్రదన్నని.

ఔనన్నట్టు నేలవేపుచూస్తూ తలూపేడు చంద్రదన్న.

"ఎందుకు తీసుకున్నావ్?" యీ మారు గొంతుకూడా భయంకరంగా వుంది.

"నాది పోనాది" అన్నాడు చంద్రదన్న మేష్టారి కళ్ళల్లోకి సూటిగా చూస్తూ.

"నీది పోతే వాడిది తీసుకుంటావా?" గర్జించేరు మేష్టారు.

చంద్రదన్నకి తన బలపం పోయినప్పుడు, కరణం కొడుకు దగ్గర వున్న రెండింటిలోనూ

---

అబ్రహామ్ లింకన్ చిన్న తనం నుంచీ కూడా హాస్యోక్తులకీ చతురోక్తులకీ పేరు పడ్డాడు. అతను కాంగ్రెస్‌లో చేరకముందు ఒకనాడు ఒక మతగురువు వద్దకు వెళ్ళాడు. స్వర్గ నరకాల ప్రాశస్త్యం చెప్పి, రెండూ దేవుని రాజ్యాలేనని, సుఖమూ బాధా రెండూ దేవుని లీలలేనని నచ్చచెప్పాడు గురువు. "స్వర్గానికి వెళ్ళే వాళ్ళు చేతులెత్తండి" అన్నాడు.

కొందరు చేతులెత్తారు.

"నరకానికి వెళ్ళేవాళ్ళు చేతులెత్తండి"

మరి కొందరు ఎత్తారు.

మతగురువు లింకన్ వేపు చూచి "స్వర్గానికీ వెళ్ళక నరకానికీ వెళ్ళక, ఎక్కడికి వెళతావు నాయనా నువ్వు?" అన్నాడు.

"కాంగ్రెస్ పార్టీకి" అన్నాడు లింకన్ చల్లగా.

---

ఒకటి, కరణం కొడుక్కి యిష్టమున్నా లేక పోయినా తీసుకోవడంలో తప్పు కనిపించలేదు. మేష్టారు వేసిన ప్రశ్నకు "తీసుకుంటాను" అన్నట్టు తలూపేడు.

మేష్టారుకి అమ్మవారు పూనింది.

"యిలారా" అరిచేరు.

చంద్రదన్న అమాయకంగా వెళ్ళేడు.

"చెయ్యి చాపు"

చాపేడు చంద్రదన్న.

మేష్టారు డ్రాయరులోంచి బెత్తం తీసి చంద్రదన్న చేతిమీద ఒకటి కొట్టాడు.

నిర్భయంగా స్వీకరించాడు చంద్రదన్న.

చంద్రదన్న ఏడుస్తాడేమో నని ఆశించిన మేష్టారుకి, వాడేడవకపోవడంచూసి ఆశ్చర్యం వాడు దెబ్బతింటున్నప్పుడు కూడా కన్ను మూయకపోవడం చూసి భయం కలిగేయి.

"పో! నీ స్థలంలోకి" గర్జించేరు.

చంద్రదన్న తన స్థలంలోకి వెళ్ళిపోయేడు.

"వాడి బలపం వాడికిచ్చెయ్" ఆజ్ఞాపించారు మేష్టారు. ఒక్క క్షణం చంద్రదన్న యివ్వలేదు. కరణం కొడుక్కి ఒక బలపం వుండనే వుంది. తనవద్ద బలపం లేదు. అటువంటప్పుడు కరణం కొడుక్కి తిరిగి బలపం ఎందుకు యిచ్చెయ్యాలో చంద్రదన్నకి అర్థంకాలేదు. ఓ క్షణం ఆలోచించి యిచ్చేశాడు. బహుశా పెద్దయ్యేక అర్థం అవుతుందనుకుంటూ.

"యిలారా" మళ్ళీ గర్జించేరు మాష్టారు. మళ్ళీవెళ్ళేడు చంద్రదన్న. మేష్టారు అడగకుండానే చెయ్యి చూపేడు, ఎలాగా మళ్ళీ కొడతారుగదా అని. కాని మేష్టారు కొట్టలేదు. తన డ్రాయరులోంచి బలపంతీసి వాడిచాపిన చేతిలో పెట్టేరు. చాపని చేతిలోవున్న పలక తీసుకుని. దానిమీద "ఋ, ౠ, ఌ, ౡ" అన్న అక్షరాలు రాసి, వాటి ఉచ్చారణా చెప్పి, దిద్దమన్నారు. వాటి ఉచ్చారణ సరిగ్గా అర్థం అవలేదు చంద్రదన్నకి. కాని అదే అర్థం అవుతుందన్న నమ్మకంతో దిద్దుతున్నవాడు "ఆ చేత్తోకాదు, కుడిచేత్తో" అన్న మేష్టారి పెద బొబ్బకి అదిరిపోయేడు. చంద్రదన్న వామ హస్తుడు. ఎడంచేతికి లొంగని యీ "ఋ,

యీ"లని తన కుడిచెయ్యి బలపాన్ని ఇన్ని వంకలు తిప్పలేదని చంద్రన్నకి ఓద్దతుందానే తెలుసు. అంచేత మరి వాడా ప్రయత్నం చెయ్యలేదు.

మేష్టారు మూడుసార్లు వెర్రి అరుపులు అరిచేక, చంద్రన్న కుడిచేత్తో బలపం పట్టుకున్నాడు. కొత్త పూజారత్వంలా వుంది వాడి పని. మేష్టారు రాసిన అక్షరాలమీద తప్పించి మిగతా పలకమీద చీటిలో గుర్రంలా పరుగు తీస్తోంది వాడి బలపం.

కరణం కొడుక్కి బలపం తిరిగి యిప్పించేసినందుకు వాడు మెచ్చుకోలేదు. మేష్టారు కొట్టినందుకు విచారించలేదు. కుడిచేత్తో అక్షరాలు దిద్దమన్నప్పుడు మాత్రం చాలా బాధనిపించింది వాడికి. యీలోగా ఒంటిగంటబెల్లు కొట్టేరు. పిల్లలంతా స్కూలు పక్కమైదానంలో పరిగెత్తుపోయేరు. వాడింటికి పారిపోయేడు చంద్రన్న.

పొలం నుండి రాజమ్మ యిల్లు చేరేసరికే యింట్లో వున్నాడు చంద్రన్న. స్కూలు ఎగ్గొట్టేడని గ్రహించిన రాజమ్మ, మధ్యాహ్నం తనే స్వయంగా స్కూలుకి తీసికెళ్ళింది మేష్టారికి తప్పు చెప్తామని. కాని మేష్టారొచ్చేవరకూ స్కూల్లోనే వుండమని, కదిలితే వీపు చీరేస్తానని చంద్రన్నతో చెప్పి వెళ్ళిపోయింది.

కదలకపోతే మేష్టారు వీపు చీరేస్తారని చంద్రన్నకి తెలుసు. యీవేళ, ఎలాగూ వీపు చీరుకుపోవడం తథ్యం కాబట్టి, మేష్టారిచేతే చీరించుకుందామని చంద్రన్న స్కూల్లోనే వుండిపోయేడు. వాళ్ళమ్మచేత దెబ్బలు తినడం వాడికిష్టంలేదు.

మెరుస్తున్న నామాల్తో వచ్చిన ఆచారిమేష్టారు సాక్షాత్తు యమభటుడిలా కన్పించేరు చంద్రన్న కళ్ళకి. మేష్టారు వస్తూనే వాడి రెండుచేతులూ తనఎడంచేత్తోపట్టుకుని చెవిఇదగ్గరికిలాక్కెళ్ళేరు. కుడిచేత్తో డ్రాయరు తీస్తూనే అడిగేరు "పొద్దుట ఎందుకు పారిపోయావురా."

చంద్రన్న చెప్పలేదు.

మేష్టారుకి కారణం తెలుసు.

మేష్టారు డ్రాయరులోంచి బెత్తం తీసి, వాడి వీపుమీద గట్టిగా రెండుసార్లు కొట్టేరు. వాడు



పెదవి కదిపోవడం చూసి యింకా రెచ్చిపోయేరు. మామూలు కళ్లూ ఒక్కలా మెరిసిపోతున్నాయి. యమకింకరుడినుండి యముడికి ప్రమోషను వచ్చి నట్టున్నారు.

మూడోసారి యింకా గట్టిగా బాదేరు.

మూడోదెబ్బ పడగానే కెవ్వుమని కేక మేస్టారు వెయ్యడం, చంద్రన్న తన పలక కూడా తీసుకోకుండా పారిపోవడం, మేస్టారి చేతి వేలునుండి రక్తం కారడం ఒక్కసారి చూసేరు మిగతా పిల్లలు.

అలా పారిపోయిన చంద్రన్న స్కూలు టైము అయ్యేవరకు ఇల్లు చేరలేదు. మిగతా పిల్లలు యిల్లు చేరే టైముకి వచ్చిన చంద్రన్నని చూసి మురిసిపోయింది రాజమ్మ. ప్రొద్దున్న బడి ఎగ్గొట్టినందుకు మేస్టారు కొట్టారేమోనన్న ఆలోచన రాగానే బాధపడి "రారా సెంద్రిగా" అని ఎత్తుకోబోయింది. అమ్మ ఎత్తుకుంటే వాడికి ఎప్పుడు ఎంతో బాగుంటుంది. కాని ఇప్పుడేం బాగులేదు. ఎత్తుకున్నప్పుడు ఆమె చేతులు వాడి వీపుమీద దెబ్బలకు తగిలి, బాధ దిగమింగలేక "అమ్మా" అని కళ్ళుమూసుకున్నాడు.

"ఏటిరా, ఏటిరా?" అంటూ దించేసింది వాడివేపు ఆత్రంగా ఆత్రంగా చూస్తూ. వాడు మాట్లాడలేదు. ఏం జరిగిందని అడిగినా చెప్పలేదు. చేసేది లేక ఊరుకుని, వాడికి నీళ్ళు పొయ్యడానికి పెరట్లోకి తీసుకెళ్ళింది. వాడి చొక్కా విప్పగానే, వాడి నల్లటి వీపుమీద యింకా నల్లగావున్న మూడు తట్లు చూసిన తనని ఎవరో కొరడాతో కొట్టినట్లు బాధ పడింది.

"మేస్టారు కొట్టేరా?" అని అడిగింది.

వాడు మాట్లాళ్ళేదు.

"పిల్లలు కొట్టారా?"

అయినా మాట్లాళ్ళేదు చంద్రన్న.

ఏం చేసేది లేక తనలో తానే కుమిలిపోయింది రాజమ్మ. ఆ రాత్రి చంద్రన్నని పక్కలో వేసుకొని, వాడు నిద్రపోయాక కూడా వాడి మీదకు వంగి వాడి మొహంలోకి చాలాసేపు చూస్తూ వుండిపోయిందామె. "ఏ ముదనష్టపోడికి సేతులొచ్చేయో పసోణ్ణిలా కొట్టడానికి" అనుకుంటూవుంటే, ఆమె కన్నీటిబొట్లు వాడి బుగ్గమీదపడి దీపం బుడ్డి వెల్తుర్లో వజ్రంలా మెరిసి పోయింది. ఆ కన్నీటి చుక్కని తుడవకుండానే వాడి పక్కన వాలిపోయింది రాజమ్మ.

మర్నాడుదయం చంద్రన్నని తీసుకుని స్కూలుకి బయల్దేరింది రాజమ్మ. మేస్టారే కొట్టి వుంటే "నీ సేతులు పడిపోనూ" అని తిట్టి తిరిగి తీసుకొచ్చేద్దామనుకుంది చంద్రన్నని. పిల్లలే కొట్టివుంటే "అప్పుడు నువ్వేటి సేత్తున్నావయ్య గోరూ?" అని అడిగేద్దామనుకుంది. కాని వీటివేటికి అవకాశం యివ్వలేదాచారిమేస్టారు. రాజమ్మని, చంద్రన్నని చూడగానే వాళ్ళవైపే నడిచొస్తూ, "రావే తల్లీ! రా! నేనే వద్దామనుకుంటున్నా నీకోసం. చూడవే! చూడు నీకొడుకేం చేశాడో!" అంటూ చిలక ముక్కులా వంగి వున్న తన ఎడమచేతి చూపుడు వేలు రాజమ్మ మొహం ముందు పెట్టేరు. చూడ్డానికి అచ్చు చిలక ముక్కులాగే వుంది ఎర్రగా. కాని చిలక ముక్కులాగా లేక గంట్లతో గరుగ్గా వాచిపోయుంది రాజమ్మకి తన వేలు పరీక్షకి వరిపోయే టైమిస్తే "తల్లీ మనిషి కాటుకి మందు లేదు. పత్యం తిరక్కుండానే చస్తాను" అన్నారు ఆచారి మేస్టారు. ఆయన మేస్టరీకి ముందు వైద్యం చేసేవారు.

ఆచార్ని చంపేద్దామనివచ్చిన రాజమ్మకు, ఆచారే తన్ని చంపేసినట్లయి మాటాళ్ళేదు. ఆమె మౌనం చూసి ఆచారి రెచ్చిపోయి, "వాడు బడికొస్తే నేను బడికి తాళం వేసేస్తాను. బళ్ళో ఇద్దరం ఉంటానికి వీల్లేదు" అన్నారు.

రాజమ్మేమీ మాట్లాడకుండా చంద్రన్నని తీసుకొని వచ్చినదారినే వెళ్ళిపోయింది. "అయ్యవోరు మాట పెకారం పత్తే బావుణ్ణు" అనుకుంటూ చంద్రన్న చదివి పెద్దవాడై ఏనుగెక్కి పట్టం కట్టుకుంటాడన్న ఆశ అడుగంటిపోయింది రాజమ్మకి. ఊర్నుంచి తిరిగొచ్చిన భర్త చంద్రన్నని యింట్లో చూసి "బడికి పంపనేదేం?" అని అడిగినప్పుడు, "ఆ అయ్యవారొట్టి పశువు మావా. కొట్టుడ్లు గొడ్డుని బాదినట్టు బాదేడు. నానే మాన్పించేసినాను బడి" అంది రాజమ్మ.

చంద్రన్న చదువుకోలేకన్నా బాధ వాడి తల్లిదండ్రులకెన్నడూ లేదు. వాణ్ణి బళ్లో వెయ్యకముందోసారి వాడి తండ్రి "యీణ్ణి బళ్ళో ఏస్తే బావుణ్ణే" అంటే "యీడికి సదువు నేకపోతేనేంలే మావా? ఉద్దోగం సెయ్యాలా? ఊళ్ళేలాలా? మనకున్న దానికి సాల్దా" అనేసింది రాజమ్మ. ఆమె భర్త కూడా "ఏం యిట్టం" అనుకున్నాడు.

చంద్రన్న చచ్చిన పాముల్తోనూ, బతికిన తేళ్ళతోను ఆడకుండా వుండాలని వాళ్ళమ్మ బళ్లో వేస్తే ఆదారి మేష్టారికి పాము కరిచిన కంటె ఎక్కువ భయంవేయడం వల్ల చంద్రన్న చదువాగిపోయింది.

చదువు మానేసిన చంద్రన్నకి పదిరోజుల పాటు కాలం దివాన్ రాజాగారి తెల్లగుర్రంలా దౌడు తీసింది. కాని తర్వాత అకస్మాత్తుగా ఆగిపోయినట్లనిపించింది. గోకినచోటే గడ్డి గోకడం, తీసుకెళ్ళిన చోటుకే గేదెని తీసుకెళ్ళడం, ఎక్కిన చెట్టే ఎక్కడం విసుగు పుట్టింది వాడికి.

విసుగు పుట్టిన చంద్రన్న ఒక మధ్యాహ్నం ఆలోచించేడు వాళ్లనాన్న చుట్టెందుకు కాలుస్తాడా అని. వాళ్ళమ్మ ఎందుకు కాల్చదా అన్న ఆలోచన కూడా స్ఫురించింది వాడికి. చుట్టల విషయంలో వాడికి తెలిసిన ఆడ, మగ అంతరం గురించి బుర్ర వేడెక్కేవరకూ ఆలోచించేడు. చుట్టలన్నీ మగాళ్ళకే పడ్డాయి వాడి అంచనాలో. మగాడయ్యేక చుట్ట కాల్చాలనుకున్నాడు. చుట్ట కాల్చకపోతే మగాడే కాడనుకున్నాడు.

అనుకున్నాక ఆలస్యం చెయ్యకుండా గూట్లో వున్న వాడి తండ్రిచుట్ట, అగ్గిపెట్టె తీసి పెరట్లోకి వెళ్ళేక చుట్టంటించడం, రెండు దమ్ములు లాగడం అస్పష్టంగా జ్ఞాపకం వున్నాయి. తర్వాతేం జరిగిందో ఏం జ్ఞాపకంలేదు. కాని తెలివొచ్చే



వరికి కంటతడి పెట్టుకున్న తన తల్లి వడిలో తాముండడం, తన తండ్రి పక్కనే కూర్చుని "నా చుట్టముక్కకే డబ్బులేక సత్తావుంటే యీడొకడా నా మీదికి" అనడం మాత్రం గుర్తుంది వాడికి.

ఆ మర్నాడు రాజమ్మ వాడితో "యీ పాలి మట్టూసుకెళ్లేవంటే యీపు సీరేస్తా"నంది. తన వల్లవి వీపంటే చంద్రన్నకి అమితమైన అభిమానం అంచేత మళ్ళా చుట్టూసుకి పోలేదు వాడు.

ఆ తర్వాత చంద్రన్నకి కాలం స్తంభించి పోయినట్టనిపించింది. ఊసుపోవడం మానేసింది. చిన్నప్పటినుండీ పశువులూ, జంతువాహనాలూ అంటే సరదా వుండడంవల్ల వాడి ఆలోచన వాటి మీదికిపోయింది. వాడి దృష్టిని పక్క వీధిలోనున్న చాకలాడి గాడిదా, దాని పిల్లా ఆకర్షించేయి. గాడిదపిల్ల ఎంతక్కా బొచ్చు కుక్కపిల్లలా ముద్దొస్తూవుంది. గాడిదని చూసే దానిమీద సవారీ చేసేవరకూ వాడిప్రాణం వుండబట్టలేదు. సవారీ నాశించి వాడు చాకలితో స్నేహం పట్టేడు. స్నేహం వారంరోజులు ముదిరేక చంద్రన్న తన కోరిక చాకలికి వ్యక్తం చేశేడు. చాకలి చంద్రన్న కోరిక మన్నించి, తన గాడిదమీద రెండువైపులా మాసిన బట్టల మూటలు వ్రేలాడదీసి, మధ్యన చంద్రన్నని ఎక్కించి రేవుకి దారితీసేడు. వీధి మళ్ళేవరకు గాడిద పరధ్యాన్నంగా నడిచింది. చంద్రన్నకు ఆకాశంలో తేలిపోతున్నంత, మబ్బు అంచున ప్రయాణం చేస్తున్నంత ఆనందం కలిగింది.

గాడిదా, చంద్రన్నా, చాకలీ వీధి మలుపు తిరిగేరు. ఎదురుగా వందగజాల్లో దేవాలయం కన్పిస్తోంది. ఆలయం చూడగానే చంద్రన్న లోనూ, చాకలిలోనూ ఎటువంటి మార్పు రాలేదు కాని, గాడిదలో మాత్రం అకస్మాత్తుగా బ్రహ్మాండమైన మార్పొచ్చింది. దానిలో ఒక విధమైన వికారం, ఆవేశం వచ్చేయి. అందుకు నిదర్శనంగా అది ఒక్కసారి గట్టిగా ఓండ్రపెట్టి ఆలయంవైపు దౌడు తీసింది. చంద్రన్నకి ఒక్కసారి భయం వేసింది. నవనాడులూ బిగించి, పడిపోకుండా గాడిద మెడమీదున్న జూలు గట్టిగా పట్టుకున్నాడు. పోటీచేసినట్టు పరుగెడుతోంది గాడిద. దాంతో పోటీగా పరుగెడుతున్నాడు దాని యజమాని. కాని ఆలయం చేరడంలో దాన్దే పైచేయి అయింది. ఆలయం చేరేక ఆలయంలో ప్రవేశించే యత్నంలో లేదది. పడిపోతున్న ఆలయం కాబోలు ప్రహారీగోడ ప్రక్కనాగి, వెనక తన యజమానెంత దూరంలో వున్నాడో చూసింది. వాడింకా పాతికగజాలు వెనకుండటం దానికి సంతృప్తి నిచ్చింది. వాడు చేరుకునేలోగానే మన పని కావాలని, ఎవ

---

ఒక అసామీ బస్సెక్కాడు. కండక్టరు టిక్కెట్టు కొనవయ్యా అంటే, అందరి పనీ చూడు: నేనెక్కడికీ పోతాను! అని సీట్లో కూచుని ట్రంకుపెట్టె కాళ్ళ కింద భద్రం చేసుకున్నాడు. కండక్టరు తన సంగతి మరిచిపోక పోతాడా అనుకున్నాడు అసామీ. బస్సు బయలుదేరింది.

కాసేపయిపోయినాక మళ్ళీ కండక్టరు "ఎక్కడి కెళతారండీ" అన్నాడు. "నారాయణపురం. ఎంతేమిటి. టిక్కెట్టు?" అన్నాడాసామీ.

"రూపాయి నలభై పైసలు."

"ఆ నలభై పైస లెందుకులే. రూపాయి చేసుకో" అని బేరం మొదలెట్టాడాసామీ.

"బస్సు టిక్కెట్లకి బేరాలుండవు" అని జనం అంతా వచ్చజెప్పినా వినక రూపాయి అయిదు పైసలు మించి దమ్మిడీ యివ్వనంటాడు అసామి.

కండక్టరు విసిగి, బస్సాపి, అతకి కాళ్ళ కింద ట్రంకుపెట్టె తీసి పక్కనున్న పంట కాలవలో పడేటట్టు విసిరేసి "దిగు ముదనష్టం మొహం!" అని కసిరాడు.

"చూశారా చూశారా!" అని అసామీ ఆక్రందించేడు. "ఈ కండక్టరు ఇంతసేపూ నా డబ్బు అన్యాయంగా కాజేద్దామని చూడ్డమే కాక, ఇప్పుడు నా కొడుకుని నీళ్ళలో విసిరే శాడు! ఇతన్నేంచేస్తేపాపం?"

అప్పు డందరికీ అర్థమయింది: ఆ ట్రంకుపెట్లో యేముందో.

వశక్కాని గోడకేసి రాయడం మొదలెట్టింది. గాడిద అగినందుకు సంతోషించేడు చంద్రన్న. అది గోడకేసి వీపు గోక్కుంటే మామూలు పరిస్థితుల్లోనైతే వాడికేం అభ్యంతరం వుండదు కాని ప్రస్తుతం దానికీ, గోడకీ మధ్య కాలుండటంవల్ల పెద్ద అభ్యంతరమే వుంది. వాడి కాలు చెక్కుకుపోయి రక్తం చిమ్ముతోంది. ఆచారి మేష్టార్ని తప్పించుకున్నాక మళ్ళీ మొదటిసారి చంద్రన్నకి గాడిదలో ఆచారి మేష్టారు కనిపించేరు. గాడిదని ఆగమని ఎలా చెప్పాలో వాడి కర్థంకాలేదు. ఒక్కసారి గట్టిగ ఘొల్లుమన్నాడు. గాడిద వాడ్ని పూర్తిగా అపార్థం చేసుకుంది. యింకా గట్టిగా గోడకి రాయడం ప్రారంభించింది.

యీలోగా భగవంతుడు చాకలి రూపంలో వచ్చి చంద్రన్నకి ప్రాణదానం చేశేడు. వాడు గాడిద చెవులు పట్టుకోగానే అది మిటనొక్కి పట్టాగిపోయింది. అంత బాధతోనూ కూడా చంద్రన్న యీ విషయం గమనించేడు.

"యింకా నయ్యం! బట్టల మూట వుండబట్టి సరిపోయింది కాని నేకపోతేనా..." అంటూ చాకలి చంద్రన్నని దింపి యింటికి సాగబెట్టేడు.

చంద్రన్నని చూసిన రాజమ్మకు దుఃఖం కట్టలు తెంచుకు వచ్చింది. విషయం తెలిసి చాకల్ని యిచేడుతరాలు. అచేడుతరాలు. పోయింది. ప్రపంచలోవున్న గాడిదలన్నీ సర్వనాశనం అయిపోవాలని శపించింది. "గాడిదెక్కొద్దురా కంద్రిగా. ఎక్కాలంటే గుర్రం కొని పెడతాన"ని వాగ్దానం చేసింది. గాడిదవల్ల కలిగిన కీడు పోవడానికి పదిహేను రోజులు పట్టింది. పూర్తిగా చెక్కుకుపోయిన చంద్రన్న కాలు మళ్ళీ మామూలుగా నల్లగా నిగనిగలాడుతూ అయిపోయింది. మామూలుగా అవన్ని వాడి మనసే. వాడి అమ్మ గుర్రాన్ని గురించి చెప్పినప్పుడే, వాడు గుర్రాన్నైలాగైనా ఎక్కాలని నిశ్చయించుకున్నాడు.

నిశ్చయం వుండి, గుర్రం లేకపోవడం వాడికెంతో కష్టం కల్గించింది. రాజమ్మ గుర్రాన్ని కొనమందుకూ, మాట నిలబెట్టుకో నందుకూ చాలా బాధపడ్డాడు. ఆ విషయం రాజమ్మకు తెలిసుచెప్పేడుకూడా. రాజమ్మ నవ్వి పారేసింది "పోనీ గుర్రప్పిల్లనైనా కొను, మేపుకుంటాన"ని మారాం చేశేడు. "నీ పెళ్ళికి కొంటాన్నేరా. అప్పుడు కావాలంటే ఏనుగే కొంటాన్నే" అంది రాజమ్మ నవ్వుతూ. "మావ కూతురు గుంట పెద్దదవడమెప్పుడు

అమ్మా ఈశావిడెవరో చూడు నన్ను పట్టి
ఆన్వడం లేదు, తనే కట్టేస్తోంది



శ్చ్యవది చెప్పరు!" అని మనసులోనే కుంగిపోయేడు చంద్రన్న.

అలా కృంగిపోయిన చంద్రన్నకి ఒకనాడు పొద్దున్నే లేవగానే తన పక్కింటిముందు కట్టేసి ఉన్న గుర్రాన్ని చూసేసరికి ప్రాణం లేచొచ్చినట్టయింది. మరో గంటలో ఆ గుర్రం కరీం సాయిబుదనీ, సాయిబు జట్కా తోల్తాడనీ, జట్కా వీధి చివర రావిచెట్టుక్రింద కడ్తాడనీ, తమ పక్కింట్లోనే కొత్తగా అద్దెకు దిగాడనీ వివరాలు సేకరించాడు చంద్రన్న. ఆనాడే ఆరంభమైంది సాయిబుగారి దగ్గర చంద్రన్న శుశ్రూష. కేవలం సాయిబుకి అసిస్టెంటే అయిపోయాడు. సాయిబుకి బీడీలు తేవడం దగ్గర నుండి సాయంత్రం గుర్రానికి ఉడుకునీళ్ళు పోయడంవరకు అన్నిట్లోనూ సాయపడేవాడు. వాళ్ళిద్దరి మధ్యా మైత్రి పెరిగి పోయింది. సాయిబుక్కూడా పిల్లలు లేకపోవడంవల్ల చంద్రన్నంటే అభిమానం పెరిగింది. చంద్రన్నకి రోజూ పకోడీల పొట్లం తెచ్చేవాడు సాయిబు. సాయిబు గుర్రానికి తన పొలంలోని పచ్చగడ్డి గోకితెచ్చేవాడు చంద్రన్న.

వాళ్ళ స్నేహం బాగా ముదిరేక చంద్రన్న సాయిబుని గుర్రాన్నెక్కించమని కోరేడు. "సవారి గుర్రంకాదు. సద్దిరుగుద్ది ఎక్కించకు" అని చంద్రన్న తండ్రి చెప్పినా వినకుండా సాయిబు చంద్రన్నని గుర్రం మీద ఎక్కించి, వీధి చివర జట్కా బండి వరకూ తీసుకెళ్ళేడు. యిలా వారం రోజులు జరిగింది. మొదటిరోజు గుర్రం ఎక్కినప్పుడు పీక గెక్కినట్టైయ్యింది చంద్రన్నకి. సంతోషంతో వాడి హృదయం పొంగి పోయింది. లాల్చీ లేకుండా - కేవలం నిక్కరుతో మాత్రం గుర్రం మీదున్న వాడి నల్లటి ఒళ్ళు లేత ఎండలో నిగనిగమెరిసిపోతూ వుంటే చూసిన రాజమ్మకు గర్వం ఆనందం ఒక్కసారికలిగాయి. నలుపైనా అందగాడనేచెప్పాలి చంద్రన్న. ఆరోగ్యంతో వాడిఒళ్లూ ఆనందంతో వాడి కళ్లూ ఎప్పుడూ మెరుస్తూవుంటాయి. పెద్ద కళ్లూ, కంటినిండుగా నల్లటిగుడ్లూ, ఎత్తైయిన ముక్కూ, చిన్ననోరూ, దట్టమైన నల్లటి జుట్టు వాడి ఆకర్షణలు. "యిలాంటి ఒక్కణ్ణి కంటే చాల్ను" అనుకుని గర్వపడింది రాజమ్మ తన మామూలు ప్రకారం.

రెండోనాడు గుర్రం ఎక్కినప్పుడు కూడా సంబరపడ్డాడు చంద్రన్న. మూడోనాడు మెత్తగా లేనట్లని పించింది. నాలుగోనాడు దాని ఎముకలు గుచ్చుకున్నట్లనిపించేయి. అసలే జట్కా గుర్రం. తిండిలేక దాని పరిస్థితి మరీ అధ్వాన్నమైపోయింది. గాడిదల పక్కన నిలబెట్టినప్పుడూ మాత్రమే దాన్ని గుర్రంగా పోల్చుకోవచ్చును. విరిగిపోయిన వెదురుబుట్టకు చర్మం తొడిగినట్టుంటుంది దాని శరీరం. వీపుపైనున్న కురుపుమీద వాలే యీగల్ని తోలుకోడానికి పనికిరాని తన తోకని చికాకుగా అటూ యిటూ ఆడిస్తూ, భారంగా జట్కాని లాగుతూ, యింకా భారంగా దినాలుగడుపుతూ భగవంతుడి పిలుపుకోసం సదా కన్నీటితో ఎదురు చూస్తున్నట్టుంటుందది.

యింత అర్థం చేసుకోలేకపోయినా, స్వారీ ఆరంభించిన వారం రోజులకి, ఆ గుర్రం ఎక్కడంలో ఆనందంలేనట్టు గ్రహించేడు చంద్రన్న, తర్వాత తొక్కపీకేసినా వరుసలో గుర్రంకంటే చాకలాడి గాడిదేనయమనిపించి గుర్రపుస్వారీ మానేశాడు.

* * *

స్వారీ మానేసిన కొంతకాలం హాయిగానే గడిచింది చంద్రన్నకి. తరికోతలు సంక్రాంతి పండుగ కొట్టి యీలోగా వచ్చింది హాస్యరోజు సర్కసు. సర్కసు దేశా చంద్రన్న యింటికెదురుగా ఉన్న మైదానంలో వేసేరు.

---

ఒకావిడ తన భర్తకి తనకీ పడకపోడం, అదంతా లాయర్‌గారితో చెప్పుకొని, విడాకులకి దావా చెయ్యమని, ఫీజు ఎంతో అడిగింది.

"దానికేముందండీ, మూడు వందల్లో అంతా అయిందనిపిస్తాను" అన్నాడు లాయరు గారు.

"పోపోవయ్యా" అని ఆవిడ లేచిపోయింది. "వంద రూపాయలు పారేస్తే మనిషినే గల్లంతు చేసేవాళ్ళుండగా మూడువందలు కావాలట, అంతాచేస్తే విడాకులకి!"



సర్కస్ రాగానే సర్కసు వాళ్ళతో కలిసి పోయేడు చంద్రన్న. వుండవలసిన అన్ని హంగులూ వున్నాయా సర్కసుకి. అందం లేకుండా, కేవలం లైట్ల వెలుగుతో అందంగా కన్పించే అమ్మాయిలు, శాండోలు, గళ్ళపరుపు గుడ్డల బట్టలు కట్టుకున్న బఫూన్లు, గుర్రాలు పులులూ, సింహాలు అన్నీ వున్నాయి. అన్నిటినీ మించివున్నాయ్ ఏనుగులు.

మొదట్నుంచీ జంతువులంటే సరదా వున్న చంద్రన్నకి దుర్మార్గంగా కన్పించే పెద్దపులులు నచ్చలేదు. సిగ్గుపెట్టుకున్న వీధి కుక్కల్లా వున్నాయి సింహాలు. చంద్రన్న మనసుకి విపరీతంగా నచ్చినవి ఏనుగులు. అన్నిటికంటె బాగా నచ్చింది ఓ మోస్తరు పిల్లసైజులో వున్న ఓ ఏనుగ.

సర్కసు వచ్చిన మర్నాడే ఏనుగుల్ని కడగడానికి తీసుకెళ్ళేరు మావటీలు. అసలు ఏనుగెక్కడంలోనే వుంది గమ్మత్తనిపించింది చంద్రన్నకి. ఏనుగ వంగుతే దాని కాలు పట్టుకొని ఎక్కుతారొకడు. మరొకడ్ని ఏనుగ తొండంతో వీపు మీద కూర్చోపెట్టుకుంది. మనిషొకరకంగా ఎక్కాకే ఏనుగలు, పైకి అంతా ఎక్కాక బయల్దేరేయి ఏనుగులు స్నానానికి. అవి స్నానం చెయ్యటం మరీ గమ్మత్తనిపించింది చంద్రన్నకి. తొండాలతో అవి తమ శరీరాలు తడుపుకుంటూ వుంటే, చిన్న ఏనుగ మధ్య మధ్య పెద్దఏనుగులమీద తొండంతో నీళ్ళు జల్లుతూంటే చంద్రన్నకి ఆనందంతో తనగుండె పగిలి పోతుందనిపించింది.

ఎక్కితే ఏనుగే ఎక్కాలనుకున్నాడు చంద్రన్న. ఏనుగెక్కని వాడి జన్మ ఎందుకని కూడా అనుకున్నాడు. కొండంత ఏనుగెక్కి గాలిలో ఊగుతూ స్వారి చేస్తున్న మావటివాళ్ళని చూసి యీర్ష్య పడ్డాడు. ఎలాగైనా ఏనుగెక్కాలని నిశ్చయించుకున్న చంద్రన్న సర్కసు పనివాళ్ళతో స్నేహం పట్టాడు, వాళ్ళుకూడా వాడి స్నేహం అంగీకరించి, వాడిచేత టీలు కాఫీలు తెప్పించుకొనేవారు. జంతువుల్ని కట్టిన స్థలాన్ని బాగుచెయ్యడంలో వాడిని కూడా సాయం చెయ్యనిచ్చేవారు. అదే మహా భాగ్య మనుకొన్నాడు చంద్రన్న. కుదుస్తున్నప్పుడు ఏనుగుల దగ్గరగా వెళ్ళి వాటిని

తాకేవారు. రోజూ తన పొలంనుండి నాలుగు చెరుకుగెడలు విరుచుకొచ్చి ఏనుగులకి లంచం పెట్టేవాడు, ప్రతిరోజూ సర్కసులోకి టిక్కెట్టు లేకుండా రానిచ్చేవారు చంద్రన్నని. కాని వాడు ఏనుగుల ఫీట్సుకోసం మిగిలిన ఫీట్సన్నీ చూడాల్సివచ్చేది. పెద్ద ఏనుగని చిన్న స్టూలుమీద కూర్చోపెట్టినప్పుడు, చిన్న ఏనుగని పెద్ద బంతిమీద ఎక్కించి నడిపించినప్పుడు చంద్రన్నకి కన్నీళ్ళు తిరిగేవి.

వారం రోజులు హుషారుగా, జోరుగా గడిచిపోయేయికాని ఎనిమిదోవారు మాత్రం వాడి గుండెల్లో రాయి పడింది. సర్కసు యింకో రెండ్రోజుల్లో వెళ్ళిపోతుందని తెలియగానే, ఏనుగుల్ని చూసిన్నాడే నిర్ణయించుకున్నాడు వాడు వాట్లో ఓ దానిమీదెక్కడానికి, కాని గాడిద, గుర్రం ఎక్కినంత సులువుగాలేదు ఏనుగెక్కడం, చాకలి, పాయిబు అదగ్గానే ఎక్కించేరు చంద్రన్నని గాడిదమీద, గుర్రం మీద. కాని యీ సర్కసు మళయాళం వాళ్ళంత సులువుగా లొంగలేదు, చంద్రన్నచేత చాకిరీ చేయించుకోవడమేగాని, ఎంత బ్రతిమాలినా వాడిని ఏనుగెక్కనివ్వడంలేదు. ప్రతిరోజూ చెరువుదగ్గరెక్కిస్తామని వాడిని ఏనుగుల వెనకాలే చెరువుకి తీసుకెళ్ళేవారు. చెరువుకెళ్ళేక, టెంట్‌దగ్గరెక్కిస్తామని తిరిగి వెనకాలే తీసుకొచ్చేవారు,

సర్కసువెళిపోతుందని విన్ననాడు చంద్రన్న ఆఖరి పర్యాయంగా పిల్ల ఏనుగెక్కి ముసలి మావటీని తనని కూడా ఎక్కించమని అడిగేడు. వాడు మామూలు ప్రకారమే చెరువు దగ్గరకు రమ్మన్నారు. కాని చంద్రన్న వెళ్ళలేదు. యింటికెళిపోయి బుర్రవేడెక్కేవరకు ఆలోచించేడు ఆ తర్వాత మళ్ళా సర్కసుదేరా దగ్గర కెళ్ళలేదు.

మరో రెండ్రోజులు గడిచిపోయేయి. రాత్రి నల్లగా దయ్యంలా ప్రపంచాన్ని పట్టుకుంది. ఆ రాత్రి సర్కసు ఆటలేదు. మర్నాడు పొద్దున్నే సర్కసు వెళ్ళిపోయింది. దూకాన సట్‌షెల్లో నిద్రపోతున్న వార్డరు ఒంటిగంటయ్యేక లేచి పన్నెండు గంటలు కొట్టేడు. చుట్టుపక్కలంతా నిద్రతో నిశ్శబ్దంగావుంది. నిద్రపోనిది చంద్రన్న, వాడెక్కదామనుకున్న పిల్లఏనుగ. కోరికబలంవల్ల చంద్రన్నకి, జబ్బుచేసి పిల్ల ఏనుగకి, నిద్రరాలేదు.

తన తల్లీ తండ్రి నిద్రపోతున్నారని చంద్రన్నకితెలుసు. చప్పుడు కాకుండాలేచి, పొలంనుండి తెచ్చిన నాలుగు చెరుకుగడలూ తీసుకుని సర్కసు గుడారం వైపు బైల్దేరాడు.



ఆ కుర్రాడు అన్నం తినను అని మారాం చేస్తున్నాడు.

"ఇవేమీ తినకపోతే ఏం తింటావ్" అడిగింది తల్లి.

"వానపాములు!

ఆశ్చర్యపడుతూ ఒక ప్లేటు వానపాములు తెచ్చి ముందుపెట్టి "ఊఁ...తిను!"

"నాకు వేయించి పెట్టాలి" పెంకి కుర్రాడు కదూ!

అన్నిటినీ వేయించి పళ్ళెంలో పెట్టింది.

"నాకు అన్నీ ఒద్దు ఒకొక్కటే కావాలి."

గోలకేక పెట్టేడు. అన్నీ తీసేసి ఒక్కటే ప్లేటులో ఉంచి "ఊఁ...ఇప్పుడు తిను."


"నువ్వు సగం తిను"

సగాన్ని తిన్నట్లు నటించింది ఆవిడ.

వెంటనే ఆ కుర్రాడు బేరుమని గట్టిగా గావుకేక పెట్టేడు.

"ఏం...మళ్ళీ ఏమొచ్చిందిరా" అంది పళ్ళు పిండుకుంటూ.

"నువ్వు నాదాంట్లో సగం తినేసేవ్"



చిన్నగా వర్షంపడ్తోంది. అకాలం అయినా ఫ్యాక్టరి పొగలా నల్లని మేఘాలు ఆకాశంలో మళ్లు తిరుగుతున్నాయి. వాటిలో కరిగిపోతు న్నాడు గుడ్డి చంద్రుడు.

దూరానా వీధికుక్క బాధగా, ఆకాశంలో వున్న దేవుడివైపు తిరిగి ఏడుస్తోంది. మేఘాల వెనకాల దేవుడు అకారణంగా గర్జిస్తున్నాడు. ఆ రోజు ఆట లేకపోవడంవల్ల సర్కసువాళ్ళంతా సినిమాకి పోయేరు. నిద్రపోతున్న ఇద్దరు ముసలి కావలావాళ్లు మినహా సర్కసుదగ్గరంతా నిర్జీవంగా వుంది.

మర్నాడుదయం పొద్దెక్కేవరకూ తెలివిరాని రాజమ్మకు వీధిలో అలజడికి తెలివొచ్చింది. ఆమె లేవగానే ఆమె పక్కనున్న పక్కింటి ముసలమ్మ "పాతికేళ్ళయినా లేని నీ కెంత కష్టమొచ్చిందే తల్లీ! నీ కొడుకుని ఏనుగు నలిపినాదే అమ్మా!" అంటూ ఆమెను కౌగలించుకొని ఏడ్చింది.

పక్కమీదనుండి లేచిన రాజమ్మ మళ్ళీ పక్కమీదే కూలబడిపోయింది.

"మారాజు" ఊతాడనుకున్న కొడుకిలా ఆమె హృదయంలో చిచ్చుపెట్టి మంటకలిసి పోయేడు.

★

---

రమణమూర్తి మేడమీద కూచుని రోడ్డుమీద చూస్తున్నాడు. లోపల హాల్లో కూచుని కైకాదేవి నవల చదువుతున్న భార్యని కేకేశాడు.

"ఇటురా; నే చెప్పానే, సుబ్బారావుతో షికార్లూ సినిమాలూ చిత్తగిస్తుందే, ఆ అమ్మాయొస్తోందే!"

"ఏది యేదీ!" అంటూ వొచ్చిందామె.

"అదుగో; ఆ యెర్ర చీరావిడ!"

"బలేవారండీ! ఆ పిల్ల సుబ్బారావు పెళ్ళామే గదండీ!"

"నే కాదన్నానా? ఆవిడ సుబ్బారావుతో షికార్లు కెడుతుందన్నా నంతే!"